RNI NO : TELTEL/2023/88524

మెదక్ దినపత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 300
శుక్రవారం, అక్టోబర్ 16, 2026 , పేజీలు - 4 వెల : 2/-

మంచిమాట

మీ వెనక మీ గురించి చెడుగా మాట్లాడేవారిని గురించి ఆలోచించవద్దు. ఎందుకంటే వారి స్థానమెప్పుడూ మీ వెనకే ఉంటుంది.

ప్రైవేటీకరణపై విపక్షాల ఆరోపణల్లో నిజం లేదని వెల్లడి



- సింగరేణిని ప్రైవేటీకరించబోమని శ్రీధర్‌బాబు స్పష్టీకరణ
- గత బీఆర్ఎస్ పాలనపై మంత్రి తీవ్ర విమర్శలు
- సింగరేణికి భారీగా బకాయిలు పెట్టారని ఆరోపణ

హైదరాబాద్:సింగరేణి సంస్థను ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. సంస్థను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని కొట్టిపారేశారు. సింగరేణి భవిష్యత్తుపై కార్మికులు గానీ, ప్రజలు గానీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. సీఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మంత్రి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పదేళ్ల పాలనలో సింగరేణిని కేసీఆర్ కుటుంబం సొంత సంస్థలా మార్చుకుందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, సంస్థకు భారీగా బకాయిలు పెట్టి ఆర్థికంగా దెబ్బ తీశారని విమర్శించారు. అప్పట్లో సంస్థను నిర్వీర్యం చేసిన నాయకులు, ఇప్పుడు కార్మికుల సంక్షేమం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. సింగరేణి సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీయడమే లక్ష్యంగా బీఆర్ఎస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ఆధారాలు లేని విమర్శలను ప్రజలు, కార్మికులు పట్టించుకోవద్దని సూచించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే సింగరేణిని కాపాడిందని, ఇప్పుడు కూడా సంస్థ ప్రయోజనాలను పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను పూర్తి స్థాయిలో నడిపిస్తామని ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. వాస్తవాలు తెలుసుకోకుండా, ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

ఫిబ్రవరి నాటికి ఎల్‌నినో ప్రభావం తీవ్ర స్థాయికి



హైదరాబాద్:
తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం ప్రస్తుతం తీవ్రంగా ఉందని, 2027 ఫిబ్రవరి నాటికి అది గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో రుతుపవనాలపై గణనీయమైన ప్రభావం పడిందని, ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగాయని చెప్పారు.సంగారెడ్డి జిల్లాలోని సింగూరు జలాశయాన్ని గురువారం సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో తాగునీటి లభ్యత, సాగులో ఉన్న పంటల పరిస్థితిని అంచనా వేయడానికి క్షేత్రస్థాయి పర్యటన చేపట్టినట్లు వివరించారు. ప్రస్తుత పరిస్థితులపై గురువారం సాయంత్రం జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నట్లు వెల్లడించారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం



హనుమకొండ, అక్టోబర్ 15:
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా మడికొండలో వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ రాంచంద్రు నాయక్, ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, కుడా చైర్‌పర్సన్ సుధారాణి, కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డితో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, ఉమ్మడి జిల్లా డీసీసీ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. చరిత్రలోనే ఇంత ముందుగా ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటించడం ఇదే తొలిసారని పేర్కొంటూ, దీని వెనుక కాంగ్రెస్ పార్టీ వ్యూహాన్ని అర్థం చేసుకోవాలని సూచించారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు

కాంగ్రెస్‌ది ప్రజా పాలన కాదు..
పచ్చి దోపిడీ



హైదరాబాద్, అక్టోబర్15:
రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత మరోసారి మండిపడ్డారు. గురువారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదు.. పచ్చి దోపిడీ, లూటీ పాలన అంటూ అభివర్ణించారు. అనుచరులు, ఆప్తులకు ప్రయోజనం చేకూర్చేందుకు నిబంధనల ఉల్లంఘనలు అని విమర్శించారు. అర్హతలు లేని వారికి కమీషన్ల కోసం పనులు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రజలకు, వ్యాపారులకు రక్షణ కల్పించాల్సిన ముఖ్యమంత్రి కార్యాలయంలోనే ఆగడాలు ఏమిటని ప్రభుత్వాన్ని ఆమె సూటిగా ప్రశ్నించారు.కమీషన్ల కోసం బెదిరింపులకు పాల్పడేవారిని వదిలిపెట్టబోమని కవిత హెచ్చరించారు. తెలంగాణలోనూ మహిళా రైతుల సాధికారత చట్టం తీసుకురావాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా రైతులకు, రైతు కూలీలకు చట్టపరమైన గుర్తింపు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మహిళా రైతులకు ప్రభుత్వ పథకాలు, సామాజిక భద్రత తదితర ప్రయోజనాలు అందించాలని రేవంత్ ప్రభుత్వానికి టీఆర్ఎస్ చీఫ్ కవిత స్పష్టం చేశారు.

ఎల్‌నినో కోవిడ్ లాంటి సంక్షోభం.. రైతులు అప్రమత్తంగా ఉండాలి

- తాగు, సాగునీటితో పాటు విద్యుత్ సమస్య ఎదుర్కోబోతున్నాం : సీఎం రేవంత్ రెడ్డి
- ఎల్‌నినో పరిస్థితులకు అంతా సిద్ధం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

హైదరాబాద్ :
రాబోయే రోజుల్లో గడ్డు పరిస్థితులు తప్పవని హెచ్చరించారు. ఎల్‌నినో విపత్తు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలను వణికిస్తోందన్న సీఎం రేవంత్ రెడ్డి శాస్త్రవేత్తలు ఊహించినట్లుగానే పరిస్థితులు చేయిదాటి పోయేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో నీరు, విద్యుత్ కొరతను తీవ్రంగా ఎదుర్కోబోతున్నామని హెచ్చరించారు. అక్టోబర్‌లో ఈ స్థాయి విద్యుత్ విని యోగం చరిత్రలో ఎప్పుడూ లేదని, మార్కెట్‌లో విద్యుత్ ఏ ధరకు దొరికినా కొనేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

రిజర్వాయర్లు అన్నీ ఖాళీ అయ్యాయి

రైతులను ఆదుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని, కృష్ణా బేసిన్‌లో నీటి నిల్వలు 72 శాతం తక్కువ ఉన్నాయిని, గోదావరి బేసిన్‌లో నీటినిల్వలు 40 శాతం తక్కువ ఉన్నాయని



వెల్లడించారు. చలికాలం రాకముందే రిజర్వాయర్లు ఎండిపోతున్నాయని, రిజర్వాయర్ల నుంచి 24వేల గ్రామాలకు తాగు నీరు అందించాల్సి ఉందని, నీటి కొరత వల్ల 12 లక్షల ఎకరాల పంటలకు నష్టం జరిగే అవకాశం ఉందని, హైదరాబాద్‌కు నీరు అందించే జలశయాల్లో కూడా నీరు లేదని వివరించారు.

మార్చిలో ఉండే ఎండలు అక్టోబర్?లోనే

యాసంగిలో ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలని రైతులకు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎండల తీవ్రత వల్ల విద్యుత్ వినియోగం విపరీతంగా పెరిగిందని, సగటుపై అదనంగా 5వేల మెగావాట్ల విద్యుత్ వాడకం పెరిగిందని, మార్చిలో ఉండాల్సిన ఎండలు అక్టోబర్‌లోనే ఉన్నాయని తెలిపారు.

అఖిలపక్షాలతో రేపు సమావేశం

ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు, ఉన్నతాధికారులతో రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఎల్‌నినోపై సీఎం సలహాదారు రామకృష్ణారావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఎల్‌నినో పరిస్థితులపై రేపు అఖిలపక్షాలతో తెలంగాణ ప్రభుత్వం చర్చించనుంది.

విజయవాడలో జాతీయ సరస్ మేళా కార్యక్రమం
– ప్రారంభించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



విజయవాడ: విజయవాడలో జాతీయ సరస్ మేళా కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు. అనంతరం సరస్ మేళాలో స్టాళ్లను పరిశీలించారు. స్టాల్‌లో చీర కొనుగోలు చేసి డిజిటల్ చెల్లింపులు చేశారు. ఉత్పత్తుల ప్రత్యేకతలపై డ్వాక్రా మహిళలను అడిగి తెలుసుకున్నారు. సహజ ఉత్పత్తులు, చేనేత వస్తువులు, హ్యాండీక్రాఫ్ట్స్?లను రాష్ట్రపతి వీక్షించారు.ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి శివరాజ్ సింగ్, రామ్మోహన్ పాల్గొన్నారు. మధ్యాహ్నం స్వయం సహాయ సంఘాల మహిళలతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కలిసి భోజనం చేయనున్నారు. అనంతరం రాష్ట్రపతి దిల్లీకి బయలుదేరనున్నారు. దీంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శనకు 650 స్టాళ్లను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో తొలిసారిగా జాతీయ సరస్ మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 'స్వయం ఏపీ' బ్రాండ్ పేరుతో ఉత్పత్తులకు ప్రభుత్వం మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తుంది. నేటి నుంచి ఈనెల 31 వరకు 14 రోజులపాటు సరస్ మేళా కార్యక్రమం ఉంటుంది.

సరస్ మేళా.. ప్రతి ఇంటి నుంచి మహిళా
పారిశ్రామికవేత్త రావాలి



విజయవాడ:
విజయవాడలోని పున్నమి ఘాట్‌లో 'జాతీయ సరస్ మేళా' వైభవంగా ప్రారంభమైంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసి ఈ మేళా ను లాంఛనంగా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా గ్రామీణ మహిళల నైపుణ్యానికి, వారి ఉత్పత్తులకు వేదికగా నిలిచే ఈ కార్యక్రమానికి కనకదుర్గమ్మ సన్నిధి, కృష్ణమ్మ తీరం వేదిక కావడం విశేషం.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేళ విజయవాడలో ఈ మేళా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఢిల్లీ తర్వాత తొలి సారిగా ఇక్కడ ఏర్పాటు చేసేందుకు అంగీ కరించిన రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపారు. పేద కుటుంబంలో పుట్టి, ఎన్నో కష్టాలను ఎదు ర్కొని రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన ద్రౌపది ముర్ము జీవితం మహిళలందరికీ ఆదర్శమని కొనియా డారు. మహిళలు సంకల్పిస్తే ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించగలరని ముర్ము నిరూపించారని ప్రశంసించారు.మహిళా శక్తిని చాటేందుకే విజయవాడలో ఈ మేళాను ఏర్పాటు చేశామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన 650 స్టాళ్లు మహిళల నైపుణ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామీణ ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం, కొత్త వ్యాపార అవకాశాలు సృష్టించడం ఈ మేళా ప్రధాన ఉద్దేశమని

ఎల్‌నినో, కొవిడ్ లాంటి విపత్తుల కంటే ప్రమాదకరం కాంగ్రెస్ పాలన



హైదరాబాద్ : ప్రజలు, ఉద్యోగులు మీ ఉద్యోగాలు ఊడగోడుతారు చూస్కో రేవంత్ అని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావుఫైర్ అయ్యారు. విద్యుత్ సంక్షోభానికి మీ చేతగానితనమే కారణం అని వారి ఉద్యోగాలు పోతాయని సీఎం మాట్లాడటంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పు మీరు చేసి, అధికారుల మీద నెపం నెట్టడం సీఎం, మంత్రులకు పరిపాటిగా మారిందని విమర్శించారు. బొగ్గు నిల్వలు కూడా పెట్టుకోకుండా విద్యుత్ సంక్షోభానికి కారణమైంది మీరు కాదా? అని ప్రశ్నించారు. సమీక్షలు కూడా చేయకుండా, విద్యుత్ రంగాన్ని గాలికి వదిలేసి, కరెంట్ కోతలకు కారణం అయ్యింది మీరేనని గుర్తు చేశారు. ఇప్పుడు నింద మొత్తం అధికారుల మీద వేసి, మీరు సుద్దపూసలా మాట్లాడుతారా? అని మండిపడ్డారు.9 నెలలుగా ఎల్‌నినో ప్రభావం గురించి వాతావరణ శాఖ, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తూనే వచ్చారు. కానీ మీరు మాత్రం మొద్దు నిద్రలో ఉన్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు.. ఇప్పుడు నిద్ర లేచి అధికారులను సస్పెండ్ చేస్తామని బెదిరిస్తున్నారు. నిషేధిత భూముల జాబితాలో తప్పు చేసింది మీ ప్రభుత్వమే. కానీ అధికారుల మీద నెపం నెట్టి తప్పించుకునే ప్రయత్నం చేశారన్నారు. ఇప్పుడు కరెంట్ సంక్షోభం విషయంలోనూ మా తప్పేం లేదు, అంతా అధికారులదే అన్నట్లు మాట్లాడుతున్నారు. ఎల్‌నినో, కొవిడ్ లాంటి విపత్తు అంటున్నారు. ఈ రెండింటికంటే మించిన విపత్తు మీ పాలన అని ఎందుకు గుర్తించడం లేదు? అధికారుల ఉద్యోగాలు ఊడతాయని హెచ్చరిస్తున్నావు.. ప్రజలు, అధికారులు నీ ఉద్యోగం ఊడగొట్టకుండా చూసుకో రేవంత్ అని హితవు పలికారు.

శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

- అమీన్‌పూర్ పెద్ద చెరువు నాగలింగేశ్వర స్వామి ఆలయంలో నేత్రపర్వంగా శరన్నవరాత్రి వేడుకలు
- పూజా కార్యక్రమంలో పాల్గొన్న కొల్లూరు నరసమ్మ-యాదగిరి దంపతులు
- 2 వేల మంది భక్తులకు ఘనంగా మహా అన్నదానం





అమీన్‌పూర్, అక్టోబర్ 15:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని పెద్ద చెరువు కట్ట వద్ద వెలిసిన శ్రీ దుర్గా భవాని నాగలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు అమ్మవారు భక్తులకు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి విశేష అలంకారంలో దర్శనమిచ్చారు. ఉదయం నుంచే వేలాది మంది భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.


నేత్రపర్వంగా విశేష పూజలు -- కుంకుమార్చన:

ఈరోజు నిర్వహించిన విశిష్ట పూజా కార్యక్రమంలో కొల్లూరు శ్రీమతి, శ్రీ నరసమ్మ-యాదగిరి కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన జరిపారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ అమ్మవారికి నిర్వహించిన దివ్య మహా హారతి భక్తులకు కన్నుల పండువగా నిలిచింది. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న నరసమ్మ-యాదగిరి కుటుంబ సభ్యులను అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, దుర్గా భవాని ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. 2 వేల మందికి మహా అన్నదానం:పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ ఆవరణలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 2,000 మందికి పైగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేసినట్లు ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు.భక్తులకు ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు:ఈ సందర్భంగా శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. అమీన్‌పూర్ పరిసర గ్రామాలతో పాటు సుదూర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివస్తున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో అన్ని రకాల వసతులు, పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. రానున్న నాలుగు రోజుల పాటు కూడా శరన్నవరాత్రి ఉత్సవాలు మరింత వైభవంగా కొనసాగుతాయని, నిత్యం మహా అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. ఉత్సవాల విజయవంతానికి సహకరిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు, అమీన్ పూర్ గ్రామస్తులకు, భక్తులకు కమిటీ సభ్యులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గ భవాని ఉత్సవ కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మల్లాపూర్ ఎంపీడీఓ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్

చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ కల్వకుంట్ల



జగిత్యాల జిల్లా.
మల్లాపూర్ మండలం.
అక్టోబర్ 15(మెదక్ టుడే న్యూస్)

కోరుట్ల నియోజకవర్గంలో ని మల్లాపూర్ ఎంపీడీఓ కార్యాలయంలో మల్లాపూర్ మండలానికి సంబంధించిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మొత్తం 28 మంది లబ్ధిదారులకు రూ.28,03 ,248/- ఇరవై ఎనిమిది లక్షల మూడు వేల రెండు వందల నలపై ఎనిమిది రూపాయల విలువగల కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులన ఎమ్మెల్యే డా. సంజయ్ లబ్ధి దారు లకు అందజేశారు.

బీరంగూడలో వైభవంగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ వైస్ చైర్మన్ సందారం నరసింహ గౌడ్





అమీన్‌పూర్, అక్టోబర్ 15:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని బీరంగూడ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ మరియు వందనపురి కాలనీలలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు జరిగిన వేడుకలకు అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సందారం నరసింహ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన కాలనీలలో కొలువుదీరిన అమ్మవార్లను దర్శించుకుని, వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు మరియు హారతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులు సందారం నరసింహ గౌడ్ గారిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా సందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ:చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక గా జరుపుకునే దసరా శరన్నవరాత్రులు మన సంస్కృతీ సంప్రదాయాలకు నిదర్శనం. లోక కళ్యాణార్థం దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం అవతరించిన జగన్మాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి. రాఘవేంద్ర కాలనీ, వందనపురి కాలనీల ప్రజలు కలిసికట్టుగా, భక్తిభావంతో ఇంత వైభవంగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం ఎంతో అభినందనీయం.నవ రాత్రులలో అమ్మవారిని ఆరాధించడం వల్ల మానసిక ప్రశాంతత, సకల శుభాలు చేకూరుతాయి. భవానీ దేవి కటాక్షంతో డివిజన్ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ప్రార్థించాను. కాలనీల అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఎల్లవేళలా నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేస్తున్నాను."ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాఘవేంద్ర కాలనీ ప్రెసిడెంట్ మల్లేష్, వైస్ ప్రెసిడెంట్ జనార్దన్ రెడ్డి, ట్రెజరర్ గోపి, శంకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి,కాలనీవాసులు ఉత్సవ కమిటీ నిర్వాహకులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ నిర్వహించారు.

18న సద్దుల బతుకమ్మ, 20న దసరా రావణ దహనం:





- అమీన్‌పూర్ పెద్ద చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, సీఐ ప్రవీణ్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ విద్యాసాగర్ రెడ్డి

అమీన్‌పూర్, అక్టోబర్ 15:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన సద్దుల బతుకమ్మ, విజయదశమి (దసరా) పండుగల సందర్భంగా అమీన్‌పూర్ గ్రామ పరిధిలోని పెద్ద చెరువు కట్ట వద్ద చేపట్టిన ఏర్పాట్లను అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, అమీన్‌పూర్ లా అండ్ ఆర్డర్ సీఐ ప్రవీణ్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ విద్యాసాగర్ రెడ్డి, గ్రామ పెద్దలతో కలిసి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ నెల 18వ తేదీ ఆదివారం నాడు నిర్వహించే సద్దుల బతుకమ్మ నిమజ్జనోత్సవం, అలాగే 20వ తేదీ మంగళవారం దసరా పర్వదినం సందర్భంగా నిర్వహించనున్న భారీ రావణ దహన కార్యక్రమాలకు సంబంధించి భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, మౌలిక వసతుల ఏర్పాట్లపై అధికారులతో కలసి సమగ్రంగా సమీక్షించారు.అన్ని శాఖల సమన్వయంతోనే వేడుకల విజయవంతం: మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ, పట్టణ ప్రజలంతా కలిసికట్టుగా జరుపుకునే బతుకమ్మ, దసరా ఉత్సవాలను అత్యంత వైభవంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. 18న సద్దుల బతుకమ్మ, 20న దసరా రావణ దహన కార్యక్రమాలకు వేలాదిగా తరలివచ్చే మహిళలకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ వేడుకలు విజయవంతం కావాలంటే పోలీస్ శాఖ, ట్రాఫిక్ విభాగం, మున్సిపల్ సిబ్బందితో పాటు అన్ని శాఖల అధికారుల సంపూర్ణ సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజల సమన్వయంతోనే ఈ ఉత్సవాన్ని దిగ్విజయం చేయగలమని స్పష్టం చేస్తూ, ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని కోరారు.పటిష్ట భద్రతా చర్యలు.. నిబంధనలు పాటించాలి: సీఐ ప్రవీణ్ రెడ్డిఅనంతరం అమీన్‌పూర్ సీఐ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ, ఉత్సవాల వేళ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. పోలీస్ శాఖ తరపున పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొంటూ పలు మార్గ దర్శకాలను వివరించారు:చెరువు వద్ద రక్షణ కంచె, గజ ఈతగాళ్లు: 18వ తేదీ ఆదివారం సద్దుల బతుకమ్మ నిమజ్జనం జరిగే పెద్ద చెరువు ఘాట్ల వద్ద భక్తులు ప్రమాదవశాత్తు లోతైన నీటిలోకి వెళ్లకుండా పటిష్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, అత్యవసర రక్షణ కోసం నిపుణులైన గజ ఈతగాళ్లను నిరంతరం అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు.రావణ దహనం వద్ద ఫైర్ సేఫ్టీ: 20వ తేదీ మంగళవారం జరిగే రావణ దహనం సందర్భంగా ప్రజలు, ముఖ్యంగా చిన్న పిల్లలు బాణాసంచా పేలే ప్రాంతానికి సురక్షిత దూరంలో ఉండేలా బలమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని, అగ్నిప్రమాద నివారణ చర్యగా ముందస్తుగా అగ్నిమాపక (ఫైర్) వాహనాలు, రక్షణ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు.సీసీ కెమెరాల నిఘా, లైటింగ్: అనుమానాస్పద వ్యక్తులు, ఆకతాయిలపై నిఘా ఉంచేందుకు ప్రాంగణమంతటా సీసీ కెమెరాలతో పాటు మఫ్టీ పోలీసులతో పహారా ఉంటుందన్నారు. రాత్రి వేళల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా చెరువు కట్ట పొడవునా ఫ్లడ్ లైట్లు, నిరంతర విద్యుత్, స్వచ్ఛమైన తాగునీటి సదుపాయాలు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు.ట్రాఫిక్ రద్దీ లేకుండా ముందస్తు ప్రణాళిక: ట్రాఫిక్ సీఐ విద్యాసాగర్ రెడ్డి ట్రాఫిక్ సీఐ విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ, పండుగ వేళ వాహనదారులకు, పాదచారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ కార్యాచరణ రూపొందించామని తెలిపారు: ప్రత్యేక పార్కింగ్ స్థలాలు: చెరువు కట్ట, ఉత్సవ ప్రాంగణానికి వచ్చే భక్తుల వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలను కేటాయిస్తున్నామని, రోడ్లపై వాహనాలు నిలపకుండా కేటాయించిన స్థలాల్లోనే పార్క్ చేయాలని సూచించారు.

ట్రాఫిక్ డైవర్షన్లు: రద్దీని నియంత్రించేందుకు అవసరమైన చోట్ల ముందస్తు ట్రాఫిక్ డైవర్షన్లు అమలు చేస్తున్నామని, కీలక కూడళ్ల వద్ద నిరంతరం ట్రాఫిక్ సిబ్బంది విధులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించి ట్రాఫిక్ నియమాలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, స్థానిక గ్రామ పెద్దలు పట్లోళ్ల ఉపేందర్ రెడ్డి, పట్లోళ్ల ప్రమోద రెడ్డి, తుమ్మల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల ప్రతాప్ రెడ్డి, కొల్లూరి గోపాల్, అమీన్పూర్ యువ నాయకుడు తుమ్మల రుష్వంత్ రెడ్డి, నల్ల మధు రెడ్డి, తుమ్మల దేవేందర్ రెడ్డి, ఉత్సవ కమిటీ నిర్వాహకులు, పోలీస్, ట్రాఫిక్ సిబ్బంది, మున్సిపల్ అధికారులు మరియు నాయకులు పాల్గొన్నారు.

షిరిడి సాయి కాలనీలో ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

భువనేశ్వరి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



అమీన్‌పూర్, అక్టోబర్ 15:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని బీరంగూడ డివిజన్ పరిధిలోని స్థానిక షిరిడి సాయి కాలనీ కమిటీ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కాలనీలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజున అమ్మవారు శ్రీ భువనేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ బోయిని బాలమణి బాలరాజ్ మాట్లాడుతూ... కాలనీవాసులందరి సహకారంతో గత రెండు దశాబ్దాలుగా నవరాత్రి ఉత్సవాలను ఎంతో భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ సాయంత్రం అమ్మవారి హారతి అనంతరం మహిళల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాట నృత్యాలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరుగుతున్నాయని పేర్కొన్నారు. 18న సద్దుల బతుకమ్మ వేడుకలు:ఈ నెల 18వ తేదీ ఆదివారం నాడు కాలనీలోని కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో సద్దుల బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆమె ప్రకటించారు. కాలనీలోని మహిళలందరూ వేలాదిగా తరలివచ్చి, ఉత్సాహంగా పాల్గొని ఈ బతుకమ్మ ఉత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలను కలిసికట్టుగా ఇంత విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు కాలనీ పెద్దలు, కాలనీవాసులు, సొసైటీ ప్రతినిధులు, మరియు ఉత్సవ కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

శ్రీవాణినగర్‌లో ఘనంగా శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

అమ్మవారిని దర్శించుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి


అమీన్‌పూర్, అక్టోబర్ 15:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి



సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని శ్రీవాణినగర్‌లో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి శ్రీవాణినగర్‌లోని పూజా మండపాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం తుమ్మల పాండురంగారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు, హారతి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులు ఆయనను శాలువాతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ... అమ్మవారి అనుగ్రహంతో అమీన్‌పూర్ మున్సిపాలిటీ ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. కాలనీవాసులంతా కులమతాలకు అతీతంగా, ఐకమత్యంతో కలిసి ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయ మన్నారు. అమీన్‌పూర్ సమగ్రాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి తాము ఎల్లప్పుడూ ముందుంటామని, కాలనీ సమస్యల పరిష్కారంలో తమ సహకారం ఎప్పటికీ కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు పట్లోళ్ల ఉపేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘం బాధ్యులు, స్థానిక నాయకులు, మహిళలు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చేగుంటలో కోతుల బెడదతో వణుకుతున్న ప్రజలు





- రోడ్లపై, ఇళ్లపై గుంపులుగా సంచారం - అధికారులు స్పందించాలని డిమాండ్

చేగుంట, అక్టోబర్ 15 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండల కేంద్రంలో కోతుల బెడద రోజురోజుకు పెరిగిపోతోంది. ప్రధాన రహదారిపై, దుకాణ సముదాయాల పైకప్పులపై, నివాస గృహాలపై గుంపులు గుంపులుగా కోతులు సంచరిస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.తాజాగా ఓ కోతి దుకాణం షెడ్ పైకప్పుపై వేలాడుతూ తిరుగుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో చర్చనీయాంశమయ్యాయి. రోడ్డు పక్కన పడేసిన చెత్త వద్ద కూడా కోతులు గుమిగూడి ఆహారం కోసం వెతుకుతుండడం నిత్యకృత్యంగా మారింది.ఉదయం, సాయంత్రం వేళల్లో పిల్లలు, వృద్ధులు రోడ్డుపై తిరగడానికి భయపడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. కోతులు ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడంతో పాటు దుకాణ దారులకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి కోతులను పట్టుకుని అడవిలో వదిలిపెట్టాలని చేగుంట ప్రజలు కోరుతున్నారు.

అమీన్‌పూర్, అక్టోబర్ 15:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి



సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని బీరంగూడ డివిజన్ పరిధిలోని స్థానిక షిరిడి సాయి కాలనీ కమిటీ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కాలనీలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజున అమ్మవారు శ్రీ భువనేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ బోయిని బాలమణి బాలరాజ్ మాట్లాడుతూ... కాలనీవాసులందరి సహకారంతో గత రెండు దశాబ్దాలుగా నవరాత్రి ఉత్సవాలను ఎంతో భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ సాయంత్రం అమ్మవారి హారతి అనంతరం మహిళల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాట నృత్యాలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరుగుతున్నాయని పేర్కొన్నారు. 18న సద్దుల బతుకమ్మ వేడుకలు:ఈ నెల 18వ తేదీ ఆదివారం నాడు కాలనీలోని కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో సద్దుల బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆమె ప్రకటించారు. కాలనీలోని మహిళలందరూ వేలాదిగా తరలివచ్చి, ఉత్సాహంగా పాల్గొని ఈ బతుకమ్మ ఉత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలను కలిసికట్టుగా ఇంత విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు కాలనీ పెద్దలు, కాలనీవాసులు, సొసైటీ ప్రతినిధులు, మరియు ఉత్సవ కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జవహర్ నగర్‌లో విద్యుత్ మీటర్ల దందా

- ప్రభుత్వ భూముల కబ్జాలకు విద్యుత్ కనెక్షన్ల అండనా.?
- నోటరీ పేపర్లు ఉంటే చాలు.. మీటర్ జారీకి గ్రీన్ సిగ్నలా.?
- ఒక్కో మీటర్‌కు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు వసూళ్లంటూ ఆరోపణలు
- లైన్‌మెన్ నుంచి డీఈ వరకు అధికారుల పాత్రపై అనుమానాలు
- ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ యంత్రాంగం మౌనం ఎందుకు.?



జవహర్ నగర్,అక్టోబర్,15, మెదక్ టుడే న్యూస్:
జవహర్ నగర్ పరిధిలో విద్యుత్ మీటర్ల జారీ వ్యవహారం వివాదాస్పదంగా మారుతోంది. ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న స్థలాలకు భారీగా లంచాలు తీసుకొని విద్యుత్ మీటర్లు మంజూరు చేస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. ప్రభుత్వ భూమిపై హక్కును నిర్ధారించే రిజిస్ట్రేషన్ పట్టాలు లేకపోయినా, బాండ్ పేపర్లపై నోటరీ చేయించిన పత్రాలను ఆధారంగా చేసుకుని విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అసలు ఈ మీటర్ల జారీకి అధికారులు అనుసరిస్తున్న నిబంధనలు ఏమిటి. ఏ ప్రాతిపదికన అనుమతులు ఇస్తున్నారు. నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తున్నారా. లేక అక్రమాలకు తెరలేపుతున్నారా. అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే ఈ వ్యవహారంలో డిఈ హస్తము ఉన్నట్టు ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు.

నోటరీ పేపర్లకే ఇంత విలువా.?
ప్రభుత్వ భూములకు సంబంధించి చట్టబద్ధమైన హక్కులు(పట్టా) నిర్ధారించే పత్రాలు లేకుండానే నోటరీ పత్రాల ఆధారంగా విద్యుత్ మీటర్లు మంజూరు చేస్తున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. బాండ్ పేపర్‌పై నోటరీ చేయించుకుంటే చాలు.. విద్యుత్ మీటర్ పొందవచ్చా. నోట రీ పత్రం ఒక స్థలంపై యాజమాన్య హక్కును కల్పిస్తుందా. ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందా లేదా అనే అంశాన్ని పరిశీలించకుండానే కనెక్షన్లు మంజూరు చేస్తున్నారా. అన్నది తేలాల్సి ఉంది. అక్రమంగా విద్యుత్ మీటర్లు జారీ చేయడం వెనక ఎంత మొత్తంలో చేతులు మారాయో పూర్తిస్థాయిలో విజిలెన్స్ విచారణ చేయించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.విద్యుత్ కనెక్షన్ మంజూరు చేసుకున్న వాళ్లు ఒక్కటే భూమిపై యాజమాన్య హక్కును పొందినట్టు ఎక్కడ



నిర్ధారించదు. అయిన ప్పటికీ కనెక్షన్ల జారీ ప్రక్రియను ఆసరాగా చేసుకుని ఆక్రమణ దారులు తమ స్థలాలపై హక్కు ఉన్నట్లు ప్రచారం చేసుకునే పరిస్థితి ఏర్పడుతోందన్న ఆందోళనలు వ్యక్తమవుతు న్నాయి. ఏ ఈ, ఏడీఈ, డిఈ అధికారులు ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీ లిస్తున్నారా లేదా అన్నది ఉన్నతాధికారులే స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. గత 15 సంవత్సరాలుగా మీటర్ల జారీపై ఆర్.టి.ఐ సమాచారం సేకరించి వాస్తవాలను తెలుగులోకి తేవాలని స్వచ్ఛంద సంస్థలు కోరుతున్నాయి.

ఒక్కో మీటర్‌కు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకా.?
జవహర్ నగర్ పరిధిలో విద్యుత్ మీటర్ల జారీ వ్యవహారంలో భారీగా అక్రమ వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు మరింత సంచలనం సృష్టిస్తున్నాయి. ఒక్కో మీటర్ మంజూరుకు రూ. 5 వేల నుంచి రూ. 10 వేల వరకు లైన్మెన్, ఏఈలు కలిసి అక్రమంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో లైన్‌మెన్ నుంచి ఏఈ, ఏడిఈ, డీఈ స్థాయి అధికారుల వరకు కొందరి పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.భారీ స్థాయిలో మీటర్ల మంజూరు వెనుక ఎవరైనా మధ్యవర్తుల ద్వారా వసూళ్లకు పాల్పడుతున్నారా. ఇప్పట వరకు ఎన్ని మీటర్లు మంజూరయ్యాయి. వాటిలో ఎన్ని ప్రభుత్వ భూములు లేదా వివాదాస్పద స్థలాలకు సంబంధించినవి. దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి పత్రాలను ప్రామాణికంగా తీసుకున్నారు. అనే అంశాలపై స్టేట్ విజిలెన్స్ అధికారులచే సమగ్ర విచారణ జరగాల్సి ఉంది. ఇప్పటికే ఈ వ్యవహారంలో విద్యుత్ శాఖ సిబ్బంది, అధికారులు భారీగా అక్రమ సంపాదన కూడ బెట్టారంటూ వినిపిస్తున్న ఆరోపణలపైనా ఏసీబీ అధికారులు వచ్చి పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

కబ్జాలు ఒకవైపు.. కనెక్షన్లు మరోవైపు
ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ యంత్రాంగం ఒకవైపు ఆక్రమణలను అడ్డుకోవాల్సి ఉండగా, మరోవైపు ఆ భూముల్లో నిర్మాణాలకు విద్యుత్ కనెక్షన్లు ఎలా మంజూరవుతున్నాయన్నది కీలక ప్రశ్నగా మారింది. ప్రభుత్వ భూములపై ఆక్రమణల ఆరోపణలు ఉన్నప్పుడు రెవిన్యూ, విద్యుత్ శాఖ ల అధికారులు సమన్వయంతో పరిశీల న చేపట్టాల్సిన అవసరం లేదా.? తహసీల్దార్, ఆర్డీవో, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారంపై దృష్టి సారించారా.? ఆక్రమణలపై ఫిర్యాదులు అందినా చర్యలు తీసుకోలేదా. ఎందుకు తీసుకోలేదన్న ప్రశ్నలకు సమాధానాలు అధికారులు సమాధానం చెప్పాలని స్థానికుల డిమాండ్ చేస్తున్నారు.

అధికారుల మౌనం.. అక్రమార్కులకు అండనా.?
ప్రభుత్వ భూముల పరిరక్షణ, విద్యుత్ మీటర్ల జారీ ప్రక్రియలో పారదర్శకత కోసం ఉన్న తాధికారులు, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. నోటరీ పత్రాల ఆధారంగా మంజూరైన కనెక్షన్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా జారీ చేసిన మీటర్లు ఉన్నాయా లేదా నిర్ధారించాలి. కబ్జా స్థలాలలో నిబంధనలకు విరుద్ధంగా జారీ చేసిన మీటర్లను వెంటనే రద్దు చేసి ప్రభుత్వం తీసుకోవాలని, అదేవిధంగా భారీగా అక్రమ వసూళ్ల ఆరోపణలపై ఏసీబీ అధికారులచే విచారణ జరిపి బాధ్యులను ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారికి రెవిన్యూ, విద్యుత్, మున్సిపల్ శాఖల అవినీతి అధికారులతో పరోక్షంగా పూర్తి సహకారం అందుతోందన్న అనుమానాలకు తెరదించాల్సిన బాధ్యత విద్యుత్ శాఖతో పాటు రెవెన్యూ, మున్సిపల్ ఉన్నత అధికారులపైన, జిల్లా కలెక్టర్ పైన ఉంది. జవహర్ నగర్‌లో ఎన్ని మీటర్లు నోటరీ పత్రాల ఆధారంగా మంజూరు చేశారు. వాటికి సంబంధించిన దరఖాస్తులు, పరిశీలన నివేదికలు ఏమిటి.

అక్రమ వసూళ్ల ఆరోప ణలపై విచారణ ఎప్పుడు ప్రారం భిస్తారు.? అన్న ప్రశ్నలకు ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. ఇప్పట కైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి జవహర్ నగర్ లో ప్రభుత్వ భూముల కబ్జాలను పూర్తిస్థాయిలో వెలికితీస్తారా. లేక ప్రభుత్వ భూముల ఆక్రమణలు, విద్యుత్ మీటర్ల జారీపై జరుగుతున్న అవినీతి అక్రమాలను ప్రోత్సహిస్తారా వేచి చూడాలి.

ఆకస్మాత్తుగా చెరువులో పడి మృతి చెందిన కానిస్టేబుల్

మంచిర్యాల జిల్లా
అక్టోబర్ 15.(మెదక్ టుడే న్యూస్).
చెన్నూర్ నియోజకవర్గం లోని దుగ్నేపల్లి గ్రామానికి చెందిన సమ్మయ్య 38సం. ర ల వ్యక్తి వృత్తి రీత్యా పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తాడు.మృతుడు వేమనపల్లి మండలం,నీల్వయి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తాడు.మరణవార్త తెలియటం తో గ్రామం లో విషాద ఛాయలు అలుముకున్నాయి. అందరితో ఎంతో కలివిడిగా ఉన్న వ్యక్తి మరణ వార్త తెలియగానే బందు మిత్రు లందరు చాలా దిగ్రాంతికి కి లోనయ్యారు.కుటింబికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు .



కంపెనీలో ప్రమాదవశాత్తు కూలీ మృతి

మంచిర్యాల జిల్లా
అక్టోబర్ 15.(మెదక్ టుడే న్యూస్).చెన్నూర్ నియోజకవర్గం లోని దుగ్నేపల్లి గ్రామానికి చెందిన సమ్మయ్య 38సం. ర ల వ్యక్తి వృత్తి రీత్యా పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తాడు.మృతుడు వేమనపల్లి మండలం,నీల్వయి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తాడు.మరణవార్త తెలియటం తో గ్రామం లో విషాద ఛాయలు అలుముకు న్నాయి. అందరితో ఎంతో కలివిడిగా ఉన్న వ్యక్తి మరణ వార్త తెలియగానే బందు మిత్రు లందరు చాలా దిగ్రాంతికి కి లోనయ్యారు.కుటింబికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు .

ప్రోటీన్లు, ఫైబర్‌ను తగినంతగా తీసుకోని భారతీయులు

అధ్యయనంలో వెల్లడి.



పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న భారతీయులు ప్రోటీన్, పీచు పదార్థాలను తగినంతగా తీసుకోవడం లేదని పెప్సికో ఇండియా నిర్వహించిన తాజా అధ్యయనం వెల్లడించింది. యూరోమానిటర్ ఇంటర్నేషనల్, భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ సహకారంతో రూపొందించిన ఈ అధ్యయనంలో ఢిల్లీ, ముంబై, బెంగళూరు, కోల్‌కతా, కొచ్చి నగరాలకు చెందిన 18 నుంచి 50 ఏళ్ల మధ్య వయస్సున్న 1,250 మందిని పరిశీలించారు. ఇందులో 70 శాతం మంది రోజుకు 41 గ్రాముల కంటే తక్కువ ప్రోటీన్ తీసుకుంటున్నట్లు, 61 శాతం మంది సిఫార్సు చేసిన పరిమాణంలో పీచు పదార్థాలను తీసుకోవడం లేదని వెల్లడైంది. దాదాపు 74 శాతం మందికి రోజువారీ ప్రోటీన్ అవసరంపై అవగాహన ఉన్నప్పటికీ, 56 శాతం మందికి తమకు ఎంత ప్రోటీన్ అవసరమో సరైన సమాచారం లేదని అధ్యయనం గుర్తించింది.

అవగాహన లోపం ఎక్కువ..
పీచు పదార్థాల విషయంలోనూ అవగాహన లోపం మరింత ఎక్కువగా ఉన్నట్లు అధ్యయనం తెలిపింది. రోజువారీ పీచు అవసరంపై తమకు అవగాహన ఉందని 59 శాతం మంది చెప్పినప్పటికీ, సిఫార్సు చేసిన పరిమాణాన్ని కచ్చితంగా గుర్తించగలిగిన వారు కేవలం 11 శాతం మందే ఉన్నారు. దాదాపు 89 శాతం మంది తమ రోజువారీ ఆహారంలో ప్రోటీన్‌ను సులభంగా, సహజంగా చేర్చుకోవాలని కోరుకుంటు న్నారు. సాధారణంగా తినే ఆహార పదార్థాల రూపంలోనే ప్రోటీన్ అందుబాటులో ఉండాలని అభిప్రాయపడుతున్నారు. అయితే ప్రోటీన్ అధికంగా ఉండే ఆహార పదార్థాల ధరలు ఎక్కువగా ఉండడమే ప్రధాన అడ్డంకిగా మారింది. సుమారు 60 శాతం మంది ప్రోటీన్ సమృద్ధిగా ఉండే ఆహారం ఖరీదైనదని పేర్కొన్నారు. సులభంగా అందుబాటులో ఉండే, నమ్మదగిన పోషకాహార ఎంపికలు లేకపోవడం కూడా సరైన ఆహారాన్ని ఎంచుకోవడంలో ఇబ్బందులకు కారణమవుతోంది.

అన్ని పోషకాలు అవసరమే..
ప్రోటీన్ తీసుకోవడం ప్రస్తుతం ఒక ధోరణిగా మారుతున్నప్పటికీ, శరీరానికి కేవలం ప్రోటీన్ మాత్రమే కాకుండా అన్ని రకాల అవసరమైన పోషకాలు అందడం ముఖ్యమని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ప్రోటీన్ సప్లిమెంట్లు ప్రతి ఒక్కరికీ తప్పనిసరి కాదని, సాధారణ ఆహారం ద్వారానే చాలావరకు ప్రోటీన్ అవసరాలను తీర్చుకోవచ్చని పేర్కొంటున్నారు. శాకాహారులు పప్పుధాన్యాలు, సోయా పదార్థాలు, పనీర్, బీన్స్, గింజలు, విత్తనాలు వంటి వాటిని ఆహారంలో చేర్చుకోవచ్చు. ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు, పండ్లతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా పీచు పదార్థాల అవసరాన్ని కూడా తీర్చుకోవచ్చు. ఒకటి రెండు దోసకాయ ముక్కలు తినడం వల్లే రోజువారీ పీచు అవసరం తీరదని, పీచు అధికంగా ఉండే వివిధ ఆహార పదార్థాలను తగిన పరిమాణంలో క్రమం తప్పకుండా తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

మలబద్ధకం ఉంటే..
పీచు పదార్థాల కోసం ఇసబ్గోల్ వంటి వాటిని అందరూ తప్పనిసరిగా తీసుకోవాల్సిన అవసరం లేదని, ముఖ్యంగా మలబద్ధకం సమస్య ఉన్నవారు తమ పరిస్థితికి అనుగుణంగా వైద్యుల సలహాతో ఉపయోగించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. సరైన పరిమాణంలో పీచు తీసుకోవడం జీర్ణక్రియకు తోడ్పడడంతో పాటు బరువు నియంత్రణకు కూడా ఉపయోగపడుతుంది. ప్రోటీన్, పీచు పదార్థాలపై అవగాహన పెంచడం మాత్రమే సరిపోదని, వాటిని రోజువారీ భోజనంలో సులభంగా చేర్చుకునే మార్గాలపై స్పష్టమైన సమాచారం అందించాల్సిన అవసరం ఉందని అధ్యయనం సూచిస్తోంది. అందుబాటు ధరల్లో, సులభంగా లభించే, భారతీయుల ఆహారపు అలవాట్లకు అనుగుణమైన పోషకా హార ఎంపికలను ప్రోత్సహించడం ద్వారా ప్రజలు తమ పోషక అవసరాలను మెరుగ్గా తీర్చుకోవచ్చని నిపుణులు అభిప్రా యపడుతున్నారు.

ఎండోమెట్రియోసిస్ అంటే ఏమిటి లక్షణాలు ఎలా ఉంటాయి



ప్రపంచవ్యాప్తంగా పునరుత్పత్తి వయస్సులో ఉన్న ప్రతి పది మంది మహిళల్లో ఒకరు ఎండోమెట్రియోసిస్ అనే దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేస్తోంది. ఈ వ్యాధి ఉన్న మహి ళలకు నెలసరి సమయంలో తీవ్రమైన నొప్పి రావడంతోపాటు, గర్భాశయం లోపలి పొరను పోలిన కణజాలం గర్భాశయం వెలుపల పెరుగుతుంది. సాధారణంగా అండా శయాలు, ఫెలోపియన్ నాళాలు, కటి ప్రాంతంలో ఈ కణజాలం ఏర్పడుతుంది. దీనివల్ల వాపు, మచ్చ కణజాలం, అవయవాల మధ్య అతుకులు ఏర్పడతాయి. కొన్ని సందర్భాల్లో పేగులు, మూత్రాశయం, మూత్రపిండాలకు అనుసంధానమైన నాళాలు, నరాలపై కూడా ప్రభావం చూపుతుంది. అరుదైన పరిస్థితుల్లో ఛాతీ, ఊపిరితిత్తుల వరకు వ్యాపిస్తుంది. అయితే ఈ వ్యాధి గురించి అవగాహన తక్కువగా ఉండడం, నెలసరి నొప్పిని సాధారణమైనదిగా భావిం చడం వల్ల చాలామందికి సరైన సమయంలో వ్యాధి నిర్ధారణ కావడం లేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, వ్యాధిని గుర్తించ డానికి సగటున నాలుగు నుంచి పన్నెండేళ్ల వరకు పట్టే అవకాశం ఉంది.

ఈ లక్షణాలు కనిపిస్తే..
నెలసరి సమయంలో నొప్పి రావడం సాధారణమే అయినప్పటికీ, ఆ నొప్పి కారణంగా ఉద్యోగానికి వెళ్లలేకపోవడం, చదువుపై దృష్టి పెట్టలేకపోవడం, ప్రయాణాలు చేయలేక పోవడం లేదా రోజువారీ పనులు నిర్వహించలేకపోవడం మాత్రం నిర్లక్ష్యం చేయకూడని విషయం. తీవ్రమైన నెలసరి నొప్పి, దీర్ఘకాలిక కటి ప్రాంతపు నొప్పి, లైంగిక సంబంధాల సమయంలో నొప్పి, మలవిసర్జన లేదా మూత్రవిసర్జనలో ఇబ్బందులు, అధిక రక్తస్రావం, అలసట, కడుపు ఉబ్బరం వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలి. ఈ వ్యాధి మహిళల సంతానోత్పత్తి సామర్థ్యంతోపాటు లైంగిక, మానసిక ఆరోగ్యంపైనా ప్రభావం చూపుతుంది. కుటుంబ సభ్యులు కూడా మహిళల నొప్పిని తేలికగా తీసుకోకుండా, వారు చెబుతున్న సమస్యలను నమ్మి, అవసరమైన వైద్య సహాయం పొందేందుకు తోడ్పడాలి. ఎందుకంటే ఎండోమెట్రియోసిస్ కేవలం స్త్రీ జననేంద్రియాలకు సంబంధించిన సమస్య మాత్రమే కాదు; ఉద్యోగం, చదువు, కుటుంబ సంబంధాలు, సామాజిక జీవనం, ఆర్థిక పరిస్థితులపైనా ప్రభావం చూపిస్తుంది. నిర్లక్ష్యం చేస్తే ప్రమాదం..ఈ వ్యాధి లక్షణాలు ప్రతి మహిళలో ఒకేలా ఉండవు. కొందరిలో వ్యాధి తీవ్రంగా ఉన్నప్పటికీ లక్షణాలు తక్కువగా కనిపిస్తాయి. మరికొందరిలో వ్యాధి విస్తృతి తక్కువగా ఉన్నా తీవ్రమైన నొప్పి ఉంటుంది. జీర్ణవ్యవస్థ, మూత్రవ్యవస్థకు సంబంధించిన ఇతర సమస్యల లక్షణాలతో ఇవి పోలి ఉండడం వల్ల వ్యాధిని గుర్తించడం సంక్లిష్టంగా మారుతుంది. మూత్రపిండాలకు అనుసంధానమైన నాళాలపై ప్రభావం పడితే వాటి పనితీరుకు ముప్పు ఏర్పడుతుంది. నరాలకు సంబంధించిన సమస్యలు తీవ్రమైన నొప్పి, నాడీ సంబంధిత లక్షణాలకు కారణమవుతాయి. చికిత్స మాత్రం మహిళ లక్షణాలు, వ్యాధి తీవ్రత, వ్యక్తిగత అవసరాలు, భవిష్యత్తులో గర్భధారణ కోరుకుంటున్నారా లేదా అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది. నొప్పి తగ్గించే మందులు, హార్మోన్ చికిత్సలు, అవసరమైన సందర్భాల్లో శస్త్రచికిత్సను వైద్యులు సూచిస్తారు. అల్ట్రాసౌండ్ పరీక్షలో సమస్య కనిపించలేదని వ్యాధి లేదని నిర్ధారించలేమని నిపుణులు చెబుతున్నారు. గర్భధారణ ఎండోమెట్రియోసిస్‌కు పూర్తిస్థాయి చికిత్స కాదు. అలాగే గర్భాశయాన్ని తొలగించే శస్త్రచికిత్స చేసినంత మాత్రాన ఈ వ్యాధి పూర్తిగా నయమవుతుందని హామీ లేదు.

తేదీలను రాసి పెట్టుకోవాలి..
మహిళలు తమ నెలసరి తేదీలను మాత్రమే కాకుండా, నొప్పి తీవ్రత, కడుపు ఉబ్బరం, మూత్రవిసర్జన, మలవిసర్జనలో ఇబ్బందులు, అలసట, మందులు వాడిన తర్వాత కలిగిన మార్పులు, నొప్పి కారణంగా పనులకు దూరమైన రోజులను కూడా నమోదు చేసుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. ఇలా లక్షణాలను రాసిపెట్టుకోవడం ద్వారా వైద్యులకు సమస్యను స్పష్టంగా వివరించవచ్చు. యోగా, లోతుగా శ్వాస తీసుకునే వ్యాయామాలు మనసుకు, శరీరానికి ఉపశమనం కలిగించడంలో సహాయపడతాయని నిపుణులు సూచిస్తున్నారు. అయితే ఇవి వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కావు.

ప్రతి నెలా భరించలేనంత నొప్పిని అనుభవించడం మహిళలు తప్పని సరిగా సహించాల్సిన పరిస్థితి కాదనే విషయాన్ని కుటుంబాలు, సమాజం గుర్తించాలి. నెలసరి సహజమైన ప్రక్రియే అయినప్పటికీ, దాని కారణంగా సాధారణ జీవితం సాగించలేని స్థాయిలో నొప్పి ఉండడం సహజమని భావించకూడదు. ఎండోమెట్రియోసిస్ ఒక దీర్ఘకాలిక వ్యాధి. దీనిపై అవగాహన పెంచడం, లక్షణాలను ముందుగానే గుర్తించడం, సరైన వైద్య సేవలు నిపుణులు తెలియజేస్తున్నారు.

రైతుకు కాసులు వర్షం కురిపిస్తున్న పూల పండుగ

జహీరాబాద్, అక్టోబర్ 15 : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పూల మార్కెట్ ప్రస్తుతం పండుగలతో కళకళలాడుతోంది. బతుకమ్మ, దసరా, దీపావళి పండుగలు వరుసగా రావడంతో పూలకు ఎప్పుడూ లేనంత డిమాండ్ ఏర్పడింది. దీంతో పూల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఆరు నెలలు కష్టపడి పండించిన పూల రైతులకు ఇప్పుడు కాసుల పంట పండుతోంది.

బంతి పూలకే ఎక్కువ గిరాకీ..
బతుకమ్మ పండుగ అంటేనే పూల పండుగ. బతుకమ్మను పేర్చడానికి ప్రధానంగా బంతి పూలు, గునుగు పూలు, తంగేడు పూలు వాడతారు. ఇందులో బంతి పూలకు అధిక డిమాండ్ ఉంది. పసుపు, ఎరుపు రంగు బంతి పూలు లేనిదే బతుకమ్మ అందంగా కనిపించదు. అందుకే ప్రతి మహిళ బంతి పూల కోసం మార్కెట్ కు వస్తోంది. సాధారణ రోజుల్లో కిలో రూ.20 నుంచి రూ.30 కి అమ్మే బంతి పూలు.. ప్రస్తుతం కిలో రూ.50 నుంచి రూ.80 వరకు పలుకుతున్నాయి. ఉదయం మార్కెట్ కు వచ్చిన పూలు మధ్యాహ్నానికే అమ్ముడైపోతున్నాయి.చామంతి, గులాబీకి పోటీ..దసరా, దీపావళి పండుగలకు చామంతి, గులాబీ పూలకు ఎక్కువ డిమాండ్ ఉంది. ఎక్కువగా వాడతారు.

కరెంట్ కోతలకు మీ వైఫల్యమే కారణం.. రేవంత్‌పై హరీశ్ రావు ఫైర్!

హైదరాబాద్ :
బొగ్గు నిల్వలు, సమీక్షల్లో నిర్లక్ష్యం జరిగిందని విమర్శ ఎల్‌నినో హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపణ అధికారులపై నెపం నెడుతున్నారని సీఎం తీరుపై విమర్శ
నిషేధిత భూముల వ్యవహారాన్నీ ప్రస్తావించిన హరీశ్ రావు ప్రజలు, అధికారులు సీఎం పదవికి ముప్పుగా మారొచ్చని హెచ్చరిక
తెలంగాణలో విద్యుత్ సంక్షోభంపై రాజకీయ దుమారం మొదలైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అధికారులపై నెపం నెడుతున్నారని ఆరోపించారు. అధికారులు, ప్రజలు కలిసి మీ ఉద్యోగం ఊడగొట్టకుండా చూసుకోవాలంటూ సీఎం రేవంత్‌ను హెచ్చరించారు.రాష్ట్రంలో కరెంట్ కోతలకు, విద్యుత్ సంక్షోభానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని హరీశ్ రావు విమర్శించారు. కనీసం బొగ్గు నిల్వలు సిద్ధం



చేసుకోలేదని, విద్యుత్ రంగంపై సరైన సమీక్షలు నిర్వహించలేదని ఆరోపించారు. తొమ్మిది నెలలుగా ఎల్‌నినో ప్రభావంపై వాతావరణ శాఖ, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. ఇప్పుడు కోతలు మొదలయ్యాక అధికారులను సస్పెండ్ చేస్తామంటూ బెదిరించడం సరికాదని వ్యాఖ్యానించారు.నిషేధిత భూముల జాబితా వ్యవహారంలోనూ ప్రభుత్వం తప్పును అధికారులతొమ్మిది నెలలుగా ఎల్‌నినో ప్రభావంపై ఎకి నెట్టిందని హరీశ్ రావు ఆరోపించారు. ఇప్పుడు విద్యుత్ సంక్షోభం విషయంలోనూ అదే పద్ధతిని అనుసరిస్తోందని విమర్శించా రు.ఎల్‌నినోను కొవిడ్ లాంటి విపత్తుతో సీఎం పోల్చడంపైనా హరీశ్ రావు స్పందించారు. వీటన్నింటికంటే మీ పాలనే పెద్ద విపత్తు అని ఎందుకు గుర్తించడం లేదంటూ ప్రశ్నించారు. అధికారుల ఉద్యోగాలు తీసేస్తామని హెచ్చరించే ముందు ప్రభుత్వం తన వైఫల్యాలను గుర్తించాలని హితవు పలికారు.

ఫిబ్రవరి నాటికి ఎల్‌నినో ప్రభావం తీవ్ర స్థాయికి:

హైదరాబాద్ :తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం ప్రస్తుతం తీవ్రంగా ఉందని, 2027 ఫిబ్రవరి నాటికి అది గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో రుతుపవనాలపై గణనీయమైన ప్రభావం పడిందని, ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగాయని చెప్పారు.సంగారెడ్డి జిల్లాలోని సింగూరు జలాశయాన్ని గురువారం సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.



రాష్ట్రంలో తాగునీటి లభ్యత, సాగులో ఉన్న పంటల పరిస్థితిని అంచనా వేయడానికి క్షేత్రస్థాయి పర్యటన చేపట్టినట్లు వివరించారు. ప్రస్తుత పరిస్థితులపై గురువారం సాయంత్రం జరిగే మంత్రివర్గ సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నట్లు వెల్లడించారు.రానున్న 15 నుంచి 20 రోజులు పంటలకు అత్యంత కీలకమని సీఎస్ పేర్కొన్నారు. పంటలను కాపాడేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భూగర్భ జలమట్టాలు గణనీయంగా పడిపోవడంతో విద్యుత్ సరఫరా ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో నీరు అందుబాటులో ఉండకపోవచ్చని తెలిపారు. అందువల్ల తాగునీటి అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

నర్సాపూర్‌లో ఫుడ్ పాయిజన్.. యువకుడి మృతి



మెదక్ జిల్లా: నర్సాపూర్ ఫుడ్ పాయిజన్ ఘటనలో సాయిరామ్ అనే యువకుడు మృతిచెందాడు. స్థానికంగా ఉన్న వన్ ప్యాలెస్ రెస్టారెంట్‌లో ఇటీవల మండి బిర్యానీ తిని అస్వస్థతకు గురైన అతను చికిత్సపొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. రెస్టారెంట్‌లో బిర్యానీ తిని మొత్తం 19 మంది అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో తీవ్ర అనారోగ్యం పాలయ్యారు. దీంతో వారిని హుటాహుటిన నర్సాపూర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.అయితే, బాధితుల్లో సాయిరామ్(19) పరిస్థితి విషమంగా మారింది. దీంతో మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ యువకుడు తుదిశ్వాస విడిచాడు. మరోవైపు, నర్సాపూర్ ఏరియా ఆస్పత్రిలో 18 మందికి చికిత్స కొనసాగుతోంది. యువకుడి మృతిపై బాధిత కుటుంబసభ్యులు, బంధువులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సాయిరామ్ మృతికి కారణమైన వారిని కఠిన శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో అధికారులు స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఆహార నమూనాలను పరీక్షించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా, వారి ఆర్తనాదాలతో ఆస్పత్రి ప్రాంగణం మొత్తం విషాదఛాయలు అలుముకున్నాయి.

సీడబ్ల్యూసీ ఆమోదించాకే కాళేశ్వరం పునరుద్ధరణ - 'డిజైన్లు, డ్రాయింగ్స్‌ను మరోసారి పరిశీలించండి'

హైదరాబాద్ :కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణపై నిపుణుల కమిటీ కీలక సూచనలు చేసింది. డిజైన్లు, డ్రాయింగ్స్‌ను పరిశీలించి కొన్ని అంశాలను లేవనెత్తింది. ప్రతిపాదిత పనుల అంశాలకు సంబంధించిన అధ్యయనాలను మరోమారు పక్కాగా సరిచూసుకోవాలని సూచించింది. కేంద్ర జలసంఘం ఆమోదం అనంతరమే ముందుకెళ్లాలని తెలిపింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ ప్రక్రియలో కీలకమైన డిజైన్లు, డ్రాయింగ్స్‌ను నిపుణుల కమిటీ పరిశీలించింది. ఈ మేరకు కేంద్ర జలశక్తి శాఖ ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ రెండో సమావేశం దిల్లీలో జరిగింది. బ్యారేజీలకు సంబంధించి ఇప్పటివరకు నిర్వహించిన పరీక్షలు, అధ్యయనాల ఫలితాలను కమిటీ పరిశీలించింది. మరమ్మతులకు సంబంధించి చేపట్టిన పరీక్షలు సరిపోతాయా? వాటి ఫలితాలపై ఇంజినీర్లు సంతృప్తిగా ఉన్నారా? అని



ప్రశ్నించింది. దీనికి సమాధానంగా పరీక్షలు సరిపోతాయని ఇంజినీర్లు చెప్పినట్లు తెలిసింది. మరమ్మతుల డిజైన్లలోని కీలక ప్రతిపాదనల గురించి కమిటీ పూర్తి స్థాయిలో దృష్టి సారించింది. కొన్ని అంశాలను లేవనెత్తింది. సిల్లింగ్ బేస్‌ను విస్తరించడం వల్ల ఏర్పడే జాయింట్‌పై కమిటీ ఆరా తీసింది. ఆ జాయింట్ కారణంగా భవిష్యత్తులో ఏమైనా సమస్యలు తలెత్తే అవకాశం ఉండదా? దాన్ని అధిగమించేందుకు ఎలాంటి విధానాన్ని అనుసరిస్తారు? అని ఇంజినీర్లను ప్రశ్నించింది. అలాగే బ్యారేజీల వద్ద నీటి ప్రవాహ వేగాన్ని తగ్గించే ఎనర్జీ డిసిపేషన్ ప్రక్రియను ఎలా చేపడతారనే అంశంపైనా వివరణ కోరింది. పునరుద్ధరణ పనుల్లో ఈ అంశాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. సీకెంట్ పైల్స్ దిగువ నుంచి నీరుబ్యారేజీల పునాదులు, సీకెంట్ పైల్స్‌కు సంబంధించి కమిటీ పలు ప్రశ్నలు సంధించింది. సీకెంట్ పైల్స్ ఎంత లోతు వరకు ఉన్నాయనే విషయాన్ని కచ్చితంగా నిర్ధారించుకు న్నారా? అని అడిగింది. డయాఫ్రమ్ వాల్ నిర్మాణం తర్వాత సీకెంట్ పైల్స్ దిగువ నుంచి నీరు ప్రవహించే అవకాశం ఉందా? లేదా? అన్న విషయాన్ని అధ్యయనం చేశారా? అని ప్రశ్నించింది. స్థిరత్వాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి అంశాన్ని పక్కాగా నిర్ధారించుకోవాలని పేర్కొన్నట్లు సమాచారం. సీడబ్ల్యూసీ ఆమోదం పొందాకే పునరుద్ధరణ పనులను ప్రారంభించాలని స్పష్టం చేసింది.

ఓఎల్ఎక్స్‌లో తక్కువ ధరకే ఐఫోన్ అమాయకుల నుంచి భారీగా నగదు కాజేసిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

హైదరాబాద్ : ఎవరైనా మోసపోతే ఏం చేస్తారు? మళ్లీ అలా జరగకుండా జాగ్రత్త పడతారు. కానీ అతను మాత్రం అలా కాదు. తాను మోసపోయిన అనుభవంతోనే ఏకంగా పదుల సంఖ్యలో అమాయకులను బురిడీ కొట్టించాడు. బీటెక్ చదువుకున్న ఆ యువకుడు ఎక్కడికీ వెళ్లకుండా, ఎంచక్కా ఇంట్లోనే కూర్చుని మోసాలకు తెరలేపాడు. ఓఎల్ఎక్స్‌లో ఖరీదైన స్మార్ట్ ఫోన్ కొందామనుకున్న వారి ఆశలను క్యాష్ చేసుకున్నాడు. ఇంతకీ ఎవరా మోసగాడు? ఓఎల్ఎక్స్ వేదికగా వల పన్ని కొనుగోలుదారులు, అమ్మకందారులను ఎలా బురిడీ కొట్టించాడు? అసలు ఇంట్లో నుంచి బయటకు రాకుండానే మోసాలు ఎలా చేశాడు?తక్కువ ధరకు ఖరీదైన ఫోన్లు అమ్ముతానని బురిడీ ఓఎల్ఎక్స్ ఓఎల్ఎక్స్‌లో తక్కువ ధరకు ఖరీదైన ఫోన్ వస్తుందని ఎవరైనా ఆశపడి ఫోన్ చేస్తే చాలు ఈ కేటుగాడు వల విసురుతాడు. ఫోన్ కానీ వ్యక్తిని ఓ చోటికి రప్పించి నిజంగా ఫోన్ అమ్మే



మరో వ్యక్తిని అక్కడికే పంపిస్తాడు. తీరా అక్కడ మొబైల్ చూసుకుని, అంతా బాగుందని ఆన్‌లైన్‌లో డబ్బులు పంపగానే అసలు ట్విస్ట్ ఇస్తాడు. డబ్బులు తీసుకున్న వ్యక్తి ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తుంది. ఫోన్ తెచ్చిన వ్యక్తేమో తనకు డబ్బులు రాలేదంటూ గొడవకు దిగుతాడు. కాసేపటికి కానీ ఆ ఇద్దరికీ తాము మోసపో యామన్న నిజం అర్థం కాదు. అచ్చం ఇలాంటి స్కెచ్‌లు వేసి ఏకంగా 16 సార్లు మోసం చేశాడు.గతంలో ఓఎల్ఎక్స్ వేదికలో మోసపోయిన శ్రీరామ్‌వరంగల్ వాగ్దేవి కాలేజీలో ఇంజినీరింగ్ పూర్తి చేసిన శ్రీరామ్ కొన్నాళ్ల పాటు అయ్యప్ప సొసైటీలోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేశాడు. అయితే గతంలో ఓఎల్?ఎక్స్?లో ఒక వస్తువు కొనబోయి ఓ సైబర్ నేరగాడి చేతిలో ఇతను మోసపోయాడు. తాను నష్టపోయిన డబ్బును అదే ఓఎల్ఎక్స్ వేదికగా రాబట్టాలని డిసైడ్ అయ్యాడు. అఖిల్, మనోజ్ అనే మారు పేర్లతో చీటింగ్‌కు తెరలేపాడు. తాను ఏ విధంగా అయితే మోసపోయాడో, అచ్చం అదే విధంగా పక్కా స్కెచ్ వేసి మోసాలకు తెరలేపాడు.డబ్బులు వచ్చాక ఫోన్ స్విచ్ఛాఫ్శ్రీరామ్ మోసం చేసే విధానం చాలా సింపుల్‌గా ఉంటుంది. గూగుల్ నుంచి ఖరీదైన ఐఫోన్లు, శామ్‌సంగ్ ఫోన్ల ఫోటోలు డౌన్లోడ్ చేసి ఓఎల్ఎక్స్‌లో తక్కువ ధరకు అమ్ముతానని యాడ్స్ పెడతాడు. ఎవరైనా కొనేందుకు ఫోన్ చేస్తే కేవలం మధ్యవర్తినని, ఫోన్ అమ్మేది తన సోదరుడని నమ్మిస్తాడు. ఆ తర్వాత నిజంగా ఫోన్ అమ్మే వ్యక్తిని, కొనాలనుకునే వ్యక్తిని ఇద్దరినీ ఒకే చోటికి రప్పిస్తాడు. వాళ్లు ఫోన్ చెక్ చేసుకున్నాక, డబ్బులు మాత్రం తన క్యూఆర్ కోడ్‌కు సెండ్ చేయించుకుంటాడు. ఆ తర్వాత తన ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకుంటాడు.నిందితుడు శ్రీరామ్ ఓఎల్ఎక్స్ ప్రొఫైల్‌లో ఐఫోన్ తక్కువ ధరకే అమ్ముతామని మోసం చేసేవాడు. మొత్తం నాలుగు కమిషనరేట్?లో 4 కేసులు నమోదయ్యాయి. అతడిని మొదటిసారిగా అరెస్టు చేశాం. రిమాండ్‌కు తరలించడం జరుగుతుంది. ప్రజలు ఓఎల్ఎక్స్‌లో ఏదైనా కొనుగోలు చేసే ముందు అప్రమత్తంగా ఉండాలి

చెత్త నిర్వహణకు ఏటా రూ. 1000 కోట్లు - కార్పొరేషన్ అధికారులపై వెల్లువెత్తుతున్న విమర్శలు

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో ప్రతిరోజూ 10,000 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుంది. దాని నిర్వహణ కోసం ప్రభుత్వం ఏటా రూ. 1,000 కోట్లు ఖర్చు చేస్తోంది. ఉద్యోగుల జీతాలు మినహాయిస్తే, కేవలం చెత్త రవాణా, నిర్వహణకే రూ. 800 కోట్లు ఖర్చవుతున్నాయి. చెత్తతో సంపద సృష్టిస్తున్న ఈ రోజుల్లో వ్యర్థాల సేకరణ, రవాణా, నిర్వహణపై ఏటా వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న జీహెచ్ఎంసీ అధికారులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వికేంద్రీకరణ నమూనాను అందిపుచ్చుకుని చెత్తను కొనుగోలు చేయడానికి చిన్న తరహా పరిశ్రమలు ముందుకు వస్తున్నాయి. కార్పొరేషన్ అధికారులు రాంకీ సంస్థ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.జీతాల చెల్లింపులో జాప్యంఇటీవల పునర్విభజన ప్రక్రియతో గ్రేటర్ హైదరాబాద్ పరిస్థితి మరింత దిగజారింది. ఖజానా ఖాళీగా ఉండటంతో కమిషనర్ ఆర్వి కర్ణన్ సెప్టెంబర్ 1వ తేదీకి బదులుగా 10వ తేదీన ఉద్యోగుల జీతాలు చెల్లించారు. పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఏర్పడిన కొత్త కార్పొరేషన్లు ఎంఎంసీ,



సీఎంసీలలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. సైబరాబాద్ కార్పొరేషన్ ఆస్తి పన్ను రాబడిలో అగ్రస్థానంలో ఉన్నప్పటికీ పారిశుధ్యంపై అది చేస్తున్న ఖర్చులు ఆదాయానికి మించి పెరుగుతున్నాయి.చెత్తే సంపదచెత్తను కాల్చి విద్యుత్తును ఉత్పత్తి చేయవచ్చు. ఎరువులు తయారు చేయవచ్చు. కాగితం, లోహం, ప్లాస్టిక్?తో పాటు ఇతర పదార్థాలను రీసైక్లింగ్ ద్వారా అమ్ముకోవచ్చు. పనికిరాని వ్యర్థాలను కుప్పలుగా పోస్తే దాని నుంచి పునరుత్పాదక సహజ వాయువు ఉత్పత్తి అవుతుంది. దానిని వాహనాలు నడపడానికి లేదా వంట చేయడానికి ఉపయోగించవచ్చు.

డిస్కంలకు హైకోర్టులో ఊరట



హైదరాబాద్: తెలంగాణ డిస్కంలు ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్‌లకు గత బకాయిల అంశంలో హైకోర్టులో బుధవారం తాత్కాలిక ఊరట లభించింది. తెలంగాణ డిస్కంల నుంచి రూ. 24 కోట్లు రావాల్సి ఉందని పేర్కొంటూ ఏపీలోని ల్యాంకో కొండపల్లి పవర్ లిమిటెడ్.. కేంద్ర విద్యుత్ శాఖ అధ్వర్యంలోని 'ప్రాప్తి' పోర్టల్‌లో ఇన్వాయిస్‌లు నమోదు చేసింది. డిస్కంల వినతి మేరకు ఈ ఇన్వాయిస్‌ల అమలుపై హైకోర్టు స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణ ఈనెల 28కి వాయిదా వేసింది.

ఆ హోటల్ ఆదాయం రోజుకు రూ.75 లక్షలు..

కేటీఆర్‌పై వెంకట్ బల్మూర్ తీవ్ర ఆరోపణ

హైదరాబాద్ :
హోటల్ ఆదాయం రూ.5 కోట్ల నుంచి రూ.175 కోట్లకు ఎలా పెరిగిందని ప్రశ్న
మంత్రిగా ఎంఎన్సీలను బెదిరించి వ్యాపారం చేశారని ఆరోపణ ఆరోపణలపై చర్చకు సిద్ధమని కేటీఆర్‌కు సవాల్ త్వరలో సిరిసిల్ల బాగోతం కూడా బయటపెడతానన్న బల్మూరి
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై శాసనమండలి ప్రభుత్వ విప్ వెంకట్ బల్మూర్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. గతంలో చెప్పినట్టుగానే కేటీఆర్ చీకటి బాగోతాలను పరుసగా బయటపెడుతూనే ఉంటానని, అందులో భాగంగానే ఆయన హోటల్ వ్యాపారానికి సంబంధించిన కొన్ని విషయాలను వెల్లడిస్తున్నట్లు తెలిపారు. రూ.5 కోట్ల షేర్ విలువ ఉన్న డెక్కన్ సరాయ్ హోటల్ ఆదాయం పదేళ్లలో రూ.175 కోట్లకు ఎలా పెరిగిందో చెప్పాలని ఆయన డిమాండ్



చేశారు.ఈ విషయంపై తాను ఆరా తీయగా విస్తుపోయే నిజాలు బయటకు వచ్చాయని బల్మూర్ అన్నారు. కేటీఆర్ ఐటీ మంత్రిగా, షాడో ముఖ్యమంత్రిగా తన అధికారాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. బహుళజాతి సంస్థ (వీచీజ)లను బెదిరించి, తమ కంపెనీలకు చెందిన ఫుడ్, ఈవెంట్స్, మీటింగ్స్ వంటివి తన హోటల్‌లోనే నిర్వహించేలా ఒప్పందాలు చేయించుకున్నారని విమర్శించారు. ఈ ఒప్పందాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని, ఇది కేటీఆర్, ఆయన టీమ్ చేస్తున్న నయా దందా అని అభివర్ణించారు. ఆ హోటల్ రోజువారీ ఆదాయం సుమారు రూ.75 లక్షలు ఉంటుందని ఆయన పేర్కొన్నారు.తాను చేసిన ఆరోపణలపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని బల్మూర్ స్పష్టం చేశారు. కేటీఆర్‌కు దమ్ముంటే తన ఆరోపణలపై స్పందించాలని సవాల్ విసిరారు. అంతేకాకుండా, త్వరలోనే కేటీఆర్‌కు సంబంధించిన "సిరిసిల్ల చీకటి బాగోతం" కూడా బయటపెడతానని వెంకట్ బల్మూర్ హెచ్చరించారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..